రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 16, 2014

# ఎ.ఎ.పి. యొక్క ప్రత్యామ్నాయ రాజకీయాలు తడబడుతున్నాయి

**-అరుణ్ జైట్లీ**

(రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు)

భారత దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయాల వాగ్దానం చేసారు. ఆం ఆద్మీ పార్టీ ఇచ్చిన ప్రత్యామ్నాయ రాజకీయాల వాగ్దానం భారత సమాజంలో ఎక్కువ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తుందని నేను వ్యక్తిగతంగా భావించాను. సాంప్రదాయిక రాజకీయ పార్టీలు, రాజకీయ వేత్తలు ప్రజాజీవనంలో నైతిక విలువలకు, బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు గల ప్రాముఖ్యతను గుర్తిస్తారు. కానీ, మోసపూరితమైన, దేశాన్ని అదోగతిపాలు చేసే వైపుగా తీసుకెళుతున్నారు.

ఒక రాజకీయ పార్టీని పెట్టడం, ఆ తరువాత దానికి సభ్యులను, సిద్ధాంతాలను వెతుక్కొంటూ వెళ్ళడంలో ప్రమాదం ఉన్నది. ఆ ప్రక్రియలో దిక్కుతోచని, స్వలాభాన్ని ఆశించే కొందరు ఆ క్రొత్త సంస్థలోకి దూరారు. బెంగలూరు నుండి గతంలో విమానయాన సంస్థకు యజమాని అయిన వారొకరు, ముంబై నుండి గతంలో బ్యాంకు అధికారిగా పనిచేసిన వారు, ఇద్దరూ మార్కెట్ ఆర్థిక విధానాలను అనుసరించేవారు. ఛత్తీస్ గర్ నుండి ఒక మావోఇస్టు సిద్ధాంతాల సానుభూతిపరుడు కూడా ఆ పార్టీ సభ్యులుగా చేరారు. మరొకరు జవహర్లాల్ నెహ్రు విశ్వవిద్యాలయంలో వివిధ కాశ్మీరు బృందాలను భారత దేశానికి వ్యతిరేకంగా పోరాడేందుకు పురమాయించేవారు. ఆయన ఆ పనికి ఏ స్థాయిలో కట్టుబడి ఉన్నాడంటే యు.ఎస్. ఫెడరల్ కమిటీ (యు.ఎస్.సి.ఐ.ఆర్.ఎఫ్.) ముందు గుజరాత్ ప్రభుత్వంపై సాక్షిగా వ్యవహరించారు. ఆ పార్టీలోని ఒక ప్రముఖ సభ్యులు కాష్మీరుపై, మావోయిస్టుల ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో రక్షణ కల్పించే విషయంపై ఆ ప్రాంతాల్లో ప్రజాభిప్రాయసేకరణను కోరారు. అహ్మదాబాదు నుండి మోడీ వ్యతిరేక ప్రచారమే సంపూర్ణ వృత్తిగా చేపట్టిన ఒక సంఘ సేవకులు, ఇతర విషయాలతో పాటు ఈ పార్టీ సభ్యులను గే లైంగిక వ్యవహారాలపై వారి అభిప్రాయం కోరుతున్నారు. గే లైంగిక వ్యవహారాలపై సాంప్రదాయక అభిప్రాయాలు కలిగిన వారిని ఆ పార్టీలో చేర్చుకోవడంపై ఆమెకు అభ్యంతరాలు ఉన్నాయి.

ఈ క్రొత్త పార్టీకి న్యాయ వ్యవస్థపై ఒక విశేషమైన అభిప్రాయం ఉన్నది, దాని ప్రకారం వారు ప్రభుత్వాధికారుల క్రింద పనిచేయాలి. ఒక నిందితుడైన మంత్రికి ఒక న్యాయమూర్తి యొక్క నిర్ణయాలు సరైనవా కాదా అని నిర్ణయించే అధికారం ఉంటుంది. అతను తనపై ఇచ్చిన కోర్టు తీర్పును తిరస్కరించే అధికారం కూడా ఉంటుంది. మొదట్లో గుమికూడిన వారు ఎటువంటి నిర్ణయాన్నయినా చేయపూనుకోవచ్చు అనే వాదన ఉండేది, అది ఇప్పుడు కనుమరుగైనది. ప్రకృతి వనరుల, విమానాశ్రయాల జాతీయకరణ, రాయితీల పెంపు, తద్వారా అవసరమయ్యే అధిక పన్నులు, మొదట్లో ఆ పార్టీ ఆర్థిక విధానాలకు మూలం అనిపించింది. సిద్ధాంతాలను ప్రక్కన బెట్టి పదవీకాంక్ష ముందుకోచ్చేప్పటికి పార్టీలో చీలికలు వచ్చాయి.

ఇవన్నింటినీ మూడు వారాలకు లోపే సాధించారు. ఈ పరిశోధన విఫలం అవడంతో వారు ప్రతిపాదించిన ప్రజా జీవనంలో నైతిక విలువలకు, బాధ్యతాయుతంగా వ్యవహరించడం లాంటి వాటికి పెద్ద పీట అనే ఆదర్శాలకు విలువ లేకుండా పోయిందని మాత్రం ఇతర పార్టీలు భావించరాదు.

✵✵✵✵✵